# వేదాంతశాస్త్రము ఒకటి – ఐదవ మాడ్యుల్ – క్రమబద్ధ వేదాంతశాస్త్రము అనగానేమి?

## చర్చా ప్రశ్నలు

1. ఈ పాఠములో మీకు బాగా నచ్చిన, లేక మీరు ముఖ్యముగా నేర్చుకొనిన విషయము ఏమిటి? మీకు ఎలాంటి ప్రశ్నలు ఉండినవి?

2. బైబిల్ తో పాటు క్రమబద్ధ వేదాంతశాస్త్రమును కలిగియుండుట ఎందుకు సహాయకరముగా ఉంటుంది?

3. సమాజములో పాలుపంపులు విషయములో క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని ఏ కోణము మీకు సహాయం చేస్తుంది?

4. క్రైస్తవ జీవితమును జీవించు విషయములో క్రమబద్ధ వేదాంతశాస్త్రము మీకు ఎలా సహాయపడుతుంది?

5. భాష్యము (లేఖన వ్యాఖ్యానము) విషయములో క్రమబద్ధ వేదాంతశాస్త్రము మీకు ఎలా సహాయపడుతుంది?

6. దానిలోని విలువను ఉపయోగించుట కొరకు క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని అపాయములను మనం ఎలా సఫలీకృతముగా అధిగమించగలము?

7. వేదాంతశాస్త్రములోని మూడు కాలములలో మీరు దేనితో ఎక్కువగా గుర్తించుకుంటారు? సంఘ పితరుల కాలపు వేదాంతశాస్త్రము? మధ్యకాల పాండిత్యము? లేక సంస్కరణ వేదాంతశాస్త్రము? ఎందుకని?

8. సంఘ పితరుల కాలపు వేదాంతశాస్త్రములో మీరు ఎలాంటి అపాయములు లేక పొరపాట్లను చూస్తారు? మధ్యకాల పాండిత్యములో? లేక సంస్కరణ వేదాంతశాస్త్రములో? ఎందుకో వివరించండి.

9. క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని ఏ విషయములు మిమ్ములను ఎక్కువగా ఆకర్షిస్తాయి? మీ క్రమబద్ధ వేదాంతశాస్త్ర అధ్యయనములో మీరు జవాబివ్వాలని కోరు విశేషమైన ప్రశ్నలు ఏవైనా ఉన్నాయా?

10. మీరు దేనిని ఇష్టపడతారు, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమునా లేక క్రమబద్ధ వేదాంతశాస్త్రమునా?

11. మీరు సువార్తను పంచుకొని, ఇతరులకు పరిచర్య చేయుటకు ప్రయత్నించుచుండగా, మీ సొంత వేదాంతశాస్త్రములో మీరెప్పుడైనా సిన్క్రిటిజం చూశారా? ఎక్కడ చూశారు?

12. మీ ప్రాంతములోని సంఘములు ఏ విషయములో సిన్క్రిటిజం కు బాధితులు అయ్యాయి?

**సమీక్ష వాక్యము:** సంఘ చరిత్ర అంతటిలో బైబిల్ బోధనలు వ్యక్తపరచబడిన ప్రధానమైన విధానములతో పాలుపంచుకొనుటకు క్రమబద్ధ వేదాంతశాస్త్రము వెదకుతుంది.

**సందర్భ పరిశీలన:** ఇమ్మానుయేల్ ల్యాటిన్ అమెరికాలో ఒక సంఘ కాపరి. "ఆత్మయందు" ప్రసంగించు విషయములో అతడు అతిశయించాడు. అతడు సిద్ధపరచబడిన పత్రముల నుండిగాక, ఆత్మలో ప్రసంగించుచున్నాడని ప్రతి ఒక్కరికి, కొన్నిసార్లు పరోక్షముగా, తెలిపేవాడు. అతడు వ్యాఖ్యానములను, సంఘ విశ్వాస ప్రమాణాలను, లేక ఇతర పుస్తకములను ఎన్నడును సంప్రదించలేదు. అతడు అప్పటికప్పుడే ప్రసంగించుచున్నాడు, ఆ సమయములో అతనిని నడిపించుటకు ఆత్మకు అనుమతినిస్తున్నాడు. "అక్షరము చంపునుగాని ఆత్మ జీవింపజేయును" అని అతడు తరచుగా చెబుతుండేవాడు. అతని ఆలోచన ప్రకారం, ఇతరులు వాక్యభాగమును గురించి ఏమి ఆలోచిస్తున్నారో తెలుసుకొనుట కాదుగాని, అతని ద్వారా మాట్లాడుటకు ఆత్మకు అనుమతినిచ్చుట అయ్యున్నది.

**సమీక్ష ప్రశ్నలు:**

1. ఇమ్మనుయేల్ యొక్క ప్రసంగ తత్వమును మీరు ఎలా సమీక్షిస్తారు? దీనిని మీ అధ్యయన సమాజములో చర్చించండి.

2. సంఘ చరిత్రను గురించి లేక మునుపటి క్రైస్తవులను గురించి మీరు ఎన్ని పుస్తకములను చదివారు?

   - మీరు చదివియుంటే, కొన్నిటిని తెలుపండి.

- మీ సంఘమునకు ఒక విశ్వాస ఒప్పుకోలు లేక దాని నమ్మకములను సంగ్రహించు ఒక పుస్తకము ఉంటే, దానిని చదివారా?

  1. చదివిన యెడల, దానిని గురించి మీరేమి ఆలోచిస్తున్నారు?

  2. అది బైబిల్ యందు నమ్మకములను వ్యక్తపరచుటకు భాష్యము ఉపయోగిస్తుందా లేక వాక్యభాగములను అక్కడక్కడ నుండి ఎన్నుకుంటుందా?

**క్రియా అభ్యాసములు**

1. సంఘ చరిత్ర అంతటిలో బైబిల్ బోధనలు వ్యక్తపరచబడిన కొన్ని విధానములతో సుపరిచితము కండి.

2. మీ సంఘ విశ్వాస ఒప్పుకోలును లేక దాని బోధనల సారాంశమును ఖచ్చితంగా చదవండి.